ప్రజాశక్తి
శనివారం 24 ఫిబ్రవరి 2024 5
శ్రీ సత్యసాయి

పెనుకొండలో నిరసన తెలుపుతున్న వ్యకాసం, సిపిఎం నాయకులు

తాడిపత్రిలో త్రిముఖపోరు..?!

తాడిపత్రి... రాష్ట్రంలోనే ప్రత్యేకత కలిగిన నియోజకవర్గం. ఇక్కడ ఏ రాజకీయ పరిణామం జరిగినా అది ఒక సంచలనంగానే ఉంటుంది. ఇక్కడున్న నేతలు.. ఇక్కడ జరిగే పరిణామాలు అన్నీ కూడా గరంగరంగా ఉంటాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇవి మరింత ఎక్కువగా కన్పిస్తుంటాయి. ఈ సారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైతం ఇదే రాజకీయవేడి కన్పించే పరిస్థితులు కన్పిస్తున్నాయి. పోటీలో పాతకాపులకు తోడు కొత్తగా కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థి పోటీలో ఉంటారన్న ప్రచారంతో త్రిముఖ పోరు ఉండే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కేతిరెడ్డి పెద్దారెడ్డి

జెసి.అస్మిత్‌రెడ్డి

పేరం నాగిరెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రి నియోజకవర్గం అనగానే జెసి కంచుకోటగా గుర్తింపు ఉంది. 40 సంవత్సరాలుగా జెసి కుటుంబం ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారు. 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో అనూహ్యంగా జెసి కుటుంబానికి ఓటమి ఎదురైంది. వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన కేతిరెడ్డి పెద్దారెడ్డి జెసి.ప్రభాకర్‌రెడ్డి కుమారుడు జెసి.అస్మిత్‌రెడ్డిపై విజయం సాధించారు. అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తాడిపత్రిలో మెజార్టీ టిడిపి కౌన్సిలర్లను గెలిపించుకుని ప్రభాకర్‌రెడ్డి తన పట్టును నిలుపుకున్నారు.

2019లో కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన విజయం

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 2019 సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ప్రభంజనంలో జెసి కుటుంబాన్ని ఓడించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. జెసి కుటుంబంపై కేతిరెడ్డి సాధించిన విజయం సంచలనంగా నిలిచింది. పెద్దారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వస్తున్నారు. ప్రభుత్వ పథకాలను అందించడంతో పాటు, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర సాయాన్ని అందిస్తూ ప్రజలకు చేరువ అయ్యారు. రైతులకు సాగునీరు అందించడానికి గట్టి ప్రయత్నాలు చేసి సఫలీకతుడు అయ్యారు. పట్టణ ఆరోగ్య కేంద్రం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎంవిఐ కార్యాలయం, 100 పడకల ఆసుపత్రి, గ్రామీణ పార్క్, బైపాస్ రోడ్డు పునరుద్ధరణ తదితర అభివృద్ధి పనులను చేశారు. కాగా ఈయన అక్రమ ఇసుక రవాణా చేయించారని, పురపాలక అభివద్ధికి అడ్డుపడుతూ తాగునీటికి, పారిశుధ్యానికి, అండర్ డ్రెయినేజీ నిర్వహణకు అడ్డుపడ్డారని, డీజిల్ దుర్వినియోగం చేశారని ప్రతిపక్షం నుంచి విమర్శలు ఉన్నాయి.

తాడిపత్రిపై జెసి కుటుంబానికి పట్టు

జెసి కుటుంబానికి 1983 నుంచి తాడిపత్రి నియోజకవర్గంతో విడదీయరాని సంబంధం ఉంది. నియోజకవర్గం, తాడిపత్రి పురపాలక సంఘం అభివద్ధిలో వీరి పాత్ర ఎక్కువగా ఉందనే చెప్పాలి. పట్టణ సుందరీకరణ, పారిశుధ్యం నిర్వహణలో దేశంలో తాడిపత్రి మున్సిపాల్టీ గుర్తింపు పొందడంలో జెసి.ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అత్యధిక సౌకర్యాలతో మున్సిపల్ కార్యాలయం, దినసరి కూరగాయల మార్కెట్, పట్టణ పోలీస్ స్టేషన్, పట్టణంలో అండర్ డ్రెయినేజీ రోడ్ల విస్తరణ, సిసి రోడ్ల నిర్మాణం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, జూనియర్ కాలేజీ భవన నిర్మాణం, మార్కెట్ యార్డు, మండల కేంద్రాల్లో కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు, చాగల్లు పెండేకల్లు డ్యాముల నిర్మాణం, ఆటోనగర్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు జెసి సోదరుల హయాంలో జరిగాయి. 2019 ఎన్నికల్లో వీరు ఓటమి పాలైనా, ఈసారి జరిగే ఎన్నికల్లో గెలిచి పూర్వపు వైభవం సాధించడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. 2024 సంవత్సరం ఎన్నికలే లక్ష్యంగా జేసీ.ప్రభాకర్ రెడ్డి నియోజవకర్గంలోని అన్ని మండలాల్లో బస్సుయాత్ర చేపట్టారు. ఆయా గ్రామాల ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ మద్దతు కూడగడుతున్నారు. ఇక జెసి.దివాకర్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నా, అప్పుడప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ తన సొంత అనుచరులను పలకరిస్తూ మద్దతు కూడగడుతున్నారు. ఆయన తనయుడు జెసి.పవన్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో తిరగకపోవడం, కుటుంబంలో పోటీ చేసే విషయంలో సఖ్యత కొరవడిందననే విషయాలు ప్రతికూల అంశాలుగా ఉన్నాయి.

పేరం పోటీలో ఉంటే త్రిముఖపోరు..?!

రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని పెంచుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను బరిలో దింపడానికి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో తాడిపత్రిలో సీనియర్ నాయకుడు పేరం నాగిరెడ్డిని ఆ పార్టీ ఆహ్వానించి అభ్యర్థిగా పోటీలో నిలబడితే ప్రయోజనం ఉంటుందనే చర్చ కన్పిస్తోంది. ఇదే విషయాన్ని కొందరు కాంగ్రెస్ నేతలు ఆ పార్టీ ముఖ్య నాయకుల వద్ద చర్చించినట్లు తెలుస్తోంది. పేరం నాగిరెడ్డి నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఒక సారి తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్‌గా పని చేశారు. 2014 సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీలో చేరి ఆ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. టికెట్టు రాకపోవడంతో అప్పటి నుంచి ఆయన కాస్త రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో పేరంకు బలమైన అభిమానులు, అనుచర వర్గం ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి పేరం నాగిరెడ్డి పోటీ అనివార్యమైతే తాడిపత్రిలో ముగ్గురు బలమైన నేతలు పోటీలో ఉన్నట్లు అవుతుంది. అప్పుడు గెలుపోటముల సమీకరణాలు కూడా మారే అవకాశం ఉంది. అయితే వచ్చే ఎన్నికల్లో పోటీపై పేరం నాగిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ఇప్పటి వరకు ఎలాంటి రాజకీయ ప్రకటనా చేయలేదు. రాజకీయంగా ఆయన మౌనంగానే ఉన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీతో చర్చలు ఫలించి పేరం నాగిరెడ్డి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపితే తాడిపత్రిలో త్రిముఖ పోటీ తప్పదనే భావన రాజకీయవర్గాల్లో వ్యక్తం అవుతోంది.

◆ కాంగ్రెస్ నుంచి పేరం నాగిరెడ్డి పోటీ చేస్తారనే ప్రచారం..?

◆ మరోమారు తలపడనున్న జెసి.అస్మిత్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి

◆ పేరం పోటీలో నిలిస్తే గెలుపోటములపై ప్రభావం

రైతులపై కేంద్రం దమనకాండ

వ్యకాసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -పెనుకొండ

రైతులపై కేంద్ర ప్రభుత్వం దమనకాండను ప్రదర్శిస్తూ వారిని చంపేస్తోందంటూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో రైతు సంఘాలు చేపట్టిన ఉద్యమంలో యువరైతు శుభకరణ్ సింగ్‌ను పోలీసులు కాల్చిచంపడం కేంద్రం హత్యగా అభివర్ణిస్తూ, ఇందుకు కారకులైన వారిని శిక్షించాలని కోరుతూ శుక్రవారం నాడు పట్టణంలోని మడకశిర రోడ్డులో రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా అడుగడుగునా అడ్డుకుంటోందన్నారు. హర్యానాలో రైతులపై టియర్ గ్యాస్, ఫిరంగులతో దాడి చేశారన్నారు. రబ్బర్ బుల్లెట్ తలకు తగిలి యువరైతు శుభకరణ్ సింగ్ మరణించడం అత్యంత విచారకరం అన్నారు. ఈ రైతు మరణానికి కేంద్రప్రభుత్వమే కారణం అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిచి రైతు సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, నాయకులు ఈఎస్.వెంకటేష్, ప్రవీణ్, సాంబ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, తిప్పన్నతోపాటు రైతులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

క్లైముల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ అరుణ్ బాబు

వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఓటరు జాబితాకు సంబంధించి క్లెయిముల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ అరుణ్ బాబు ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల జాబితాపై దినపత్రికల్లో ప్రచురితమైన వార్తంశాలు, వివిధ రాజకీయపక్షాలు తెలియజేసిన అభ్యంతరాలపై సవివరంగా విచారణ చేసి వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అభ్యంతరాలపై అందిన ఫారం-6, 7, 8 దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై వివిధ రాజకీయపక్షాలతో ప్రతివారం సమీక్షిస్తున్నామని తెలిపారు. రాజకీయ పక్షాల ప్రతినిధులు వెలువరించిన అభ్యంతరాలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నిర్వహణ నిమిత్తం సిబ్బంది వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు, వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ఫామ్- 7 దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ కొండయ్య, నియోజకవర్గ ఎన్నికల అధికారులు, ఆర్డీవోలు భాగ్య రేఖ, వంశీకృష్ణ, వెంకటశివరామిరెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టినా వాటిని విక్రయించినా, కోనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు ఉంటాయని పుట్టపర్తి తహశీల్దార్ వేణుగోపాల్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఆదేశాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం పై చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గత కొంతకాలం నుండి పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ భూములను అమ్మకాలు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. కప్పల బండ పొలంలోని సత్యసాయి ఆసుపత్రి సమీపంలో ఆక్రమిత ప్రభుత్వ భూములలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బందితో వెళ్లి ఇటీవల పరిశీలించామన్నారు. జెసి కార్యాలయం పక్కన ఉన్న సర్వేనెంబర్ 275లో 7.89 ఎకరాలు 308లో13. 53 ఎకరాల భూమిని కొంతమంది క్రయ విక్రయాలు చేస్తూ అక్రమ నిర్మాణాలను చేపట్టడాన్ని గుర్తించి అడ్డుకున్నామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములు క్రయవిక్రయాలు చేస్తుంటే వాటిని నిలుపుదల చేయాలని లేకుంటే వారే నష్టపోతారని హెచ్చరించారు. ఆ రెండు సర్వే నెంబర్లలో మొత్తం భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని త్వరలో హద్దురాళ్లు ఏర్పాటు చేసి అందులోకి ఎవ్వరిని ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలతో సామాన్యులకు లబ్ధి : గుండుమల

ప్రజాశక్తి - మడకశిర

తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో సామాన్యులకు లబ్ధి చేకూరుతుందని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూపర్ సిక్స్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సూపర్ సిక్స్ పథకానికి ఆకర్షితులవుతున్నారన్నారు. ప్రతిరోజు మండలాలు, గ్రామాల వారీగా వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా చేరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ బావుటా ఎగరవేస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, భక్తర్, లీగల్ సెల్ కార్యదర్శి గుండుమల రాధాకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, నాయి బ్రాహ్మణ సాధికారిక జిల్లా కన్వీనర్ రామాంజనేయులు, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఐ టిడిపి తాలూకా అధ్యక్షులు కాంతా రాజు, వైబిహల్లి సర్పంచి రామాంజనేయులు, రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శివమాలధారులకు షెక్షావలి అన్నదానం

ప్రజాశక్తి - బత్తలపల్లి

శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వర ఆలయంలో శివమాలధరించిన వారికి బత్తలపల్లికి చెందిన వైసిపి నాయకులు ముసల్మాన్ నడిమింటి షేక్షావలి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం 300 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉండాలన్న ధ్యేయంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మన్నాబ్, షేక్షావలి, చోటు, గురుస్వామి రామాంజనేయులు, యోగానంద ఆచారీ, బిల్లే సూరి, కమతం లక్ష్మీనారాయణ, బోరు శివయ్య, మాతంగి రాము, పోతలయ్య. సాకే కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శివమాలధారులకు అన్నదానం చేస్తున్న ముసల్మాన్ నడిమింటి షేక్షావలి

కెజిబివిని సందర్శించిన రాష్ట్ర బృందం

ముదిగుబ్బ : స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాలను రాష్ట్రస్థాయి బృందం శుక్రవారం సందర్శించింది. అభ్యాసన అభివృద్ధి పాఠశాల స్థాయిలో ఏ విధంగా అమలు చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకోవడానికి ఈ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న బోధన, విద్యార్థుల ప్రగతి తదితర అంశాలను బృందం అధికారులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి బృంద సభ్యులు వెంకటరమణ, డేవిడ్, శ్రీనివాసులు, విజయ్ కుమార్, ఎంఇఓ కిరణ్మయి. ఎస్ఓ ఫక్రుబి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవ, మోహిధర్, సాలెహ, సీఆర్పీ బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

3న పెనుకొండలో 'జలకవనం'

జలకవనం పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హిందూపురం

సాహితి స్రవంతి ఆధ్వర్యంలో మార్చి 3న రాయలసీమ జిల్లాలో నీటి సమస్యలపై రాయలసీమ స్థాయిలో జలకవనం కార్యక్రమాన్ని పెనుకొండలో నిర్వహిస్తున్నట్లు సాహితి స్రవంతి జిల్లా కన్వీనర్ హరి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్, సాహితీ స్రవంతి రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ ప్రగతి, కవి, రచయిత సడ్లపల్లి చిదంబరరెడ్డితో కలిసి కవి సమ్మేళన కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లు, బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కష్ట జీవికి అటు ఇటు నిల్చున్న వాడే కవి అని మహాకవి శ్రీశ్రీ చెప్పిన మాటలు అక్షరసత్యమన్నారు.కవులు ప్రజా సమస్యలకు ప్రతిబింబంగా కవిత్వం రాయాలన్నారు. కవిత్వం ద్వారా ప్రజలను చైతన్యం చేయాలని సంకల్పించి సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో కళలకు పుట్టినిల్లుగా ఉన్న పెనుకొండలోని గగన్ మహాల్ వేదికగా మార్చి 3న జలకవనం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ జలకవనంలో కవిత్వం చదివేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి కవులు, కళాకారులు తమ పేర్లను ఇప్పటికే నమోదు చేసుకుంటున్నారన్నారు. ఆసక్తి గల వారు పేరు, వివరాలను ఏ.హరి కన్వీనర్ కన్వీనర్ 9491355200, పి.రాజశేఖర్ రెడ్డి కో- కన్వీనర్ 9441508510 సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. జలకవనంలో చదివిన కవితలనన్నింటినీ సంకలనంగా తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రసంశా పత్రాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరాచకానికి ముగింపు పలుకుదాం : పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఎమ్మెల్యేకేతిరెడ్డి హయాంలో ధర్మవరంలో హైటెక్ పద్ధతిలో అరాచకాలు సాగుతున్నాయని నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని 17వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ బద్రీనాథ్, వైసీపీ నాయకులు నారాయణస్వామి, రాముతో పాటు మరో 50 కుటుంబాలు పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. . వీరికి పరిటాల శ్రీరామ్ పార్టీ కండువాలు వేసి సాదారంగా ఆహ్వానించారు. 17వ వార్డుకు చెందిన కాళి, కార్తీక్, అస్లాం, గణేశ్, ఓంరాజు, సాయి, యుగందర్, ఓబుళేశు, ఆంజనేయులు, నరసింహులు, శ్రీనివాసులు, ధనుష్, ఆచారీసూరి, కాసీం, ప్రసాద్, రవి, గుర్రం ఆది, మున్నా, శ్రీనివాసులు, రమేశ్, సుబ్రమణ్యం, రమణ, బాషా, ఏడుకొండలు, రమేశ్, వెంకటేశ్, ఆదినారాయణ, బన్నీ, వివేక్ తదితరులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీలో సరైన గుర్తింపులేకనే టీడీపీలోకి చేరికలు జరుగుతున్నాయన్నారు. పలువురు టీడీపీలోకి వస్తుంటే వైసీపీకి చెందిన కొందరు నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వివిధ రూపాల్లో నాయకులపై ఒత్తిళ్లు తెస్తూ పార్టీలోకి రాకుండా ప్రయత్నిస్తున్నారన్నారు. అయితే వీటన్నింటినీ లెక్కచేయకుండా చాలా మంది టీడీపీలోకి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, పరిశేసుదాకర్, పణికుమార్, కాచర్లకంచన్న, చట్టా లక్ష్మీనారాయణ, నాగూర్‌హుస్సేన్, ముతుకూరు బీబీ, చింతపులుసు పెద్దన్న, గరుగువెంగప్ప, తలారి చంద్రమోహన్‌బాబు,కొత్తపేట ఆది, పురుషోత్తంగౌడ్, అంబటిసనత్, గోసలశ్రీరాములు, జిలకరశీన, కరెంటు ఆది, ఆత్తర్ రహీంబాషా, చిన్నూరులోకేశ్, పల్లపు రవీంద్ర, గంగారపురవి, ఆశ్వర్థనారాయణ, పోసన శ్రీనివాసులు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీలోకి చేరిన కాంగ్రెస్, వైసీపీ నాయకులు

కళాజ్యోతి సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న రైతుసంఘం, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు

రైతు వ్యతిరేకి బిజెపి : ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

రైతు శుభకరన్ సింగ్ హత్య కేంద్రప్రభుత్వ హత్యేనని, బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఏపీ రైతుసంఘం జిల్లా ఆధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీరమణ పేర్కొన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమంపై బీజేపీ ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా శుక్రవారం స్థానిక కళాజ్యోతి సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగంపట్ల నరేంద్ర మోడీ నిరంకుశత్వ విధానాలను నిరసిస్తూ రైతు కార్మికసంఘాలు ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా గతంలో రైతులకిచ్చిన హామీలను అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. దీంతో రైతాంగం శాంతియుతం గా రైతుసమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు డిల్లీకి వెళుతుంటే బీజేపీ ప్రభుత్వం రైతులపై కాల్పులు జరిపి పోలీసులచేత పైశాచిక దాడిచేయించిందన్నారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమీషన్ సిఫారసుల మేడు ఏ మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని, పంటరుణాలను మాపీ చేసి ఆత్మహత్యల నుంచిరైతాంగాన్ని కాపాడాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రైతు ఉద్యమంలో మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్రేషియా చెల్లించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్‌హెచ్ బాషా, ఎఐవైఎస్ జిల్లా అధ్యక్షులు రాజ, రైతుసంఘం మండల అధ్యక్షులు కొత్తపేట మారుతి, సిఐటియు మండల అధ్యక్షులు ఎల్ ఆదినారాయణ, నాయకులు గుర్రం వెంకటస్వామి, ఎఐటియుసి చేనేత కార్మికసంఘం జిల్లా గౌరవాధ్యక్షులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నోటీసులతో ఉద్యమాలు ఆపలేరు...

గాండ్లపెంట : బలవంతపు నోటీసులతో ఉద్యమాలను ఆపలేరని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి జి రామ్మోహన్ అన్నారు. చలో విజయవాడకు వెళ్లకూడదని స్థానిక పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఒపిఎస్ అమలు చేయాలని, 1వ పి ఆర్ సి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌ను ఆదరించండి

మడకశిర : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని ఆపార్టీ మండల కన్వీనర్ గౌడప్ప కోరారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం రొల్ల గొల్ల హట్టి, హనుమంతనపల్లి ,రొళ్లతండాలో మళ్లీ మన మడకశిర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. 26వ తేదీ నిర్వహించనున్న షర్మిల జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొల్లహట్టి శ్రీనివాస్, తూబినకుంట రామకృష్ణారెడ్డి, అన్వర్, శేషాద్రి, రఘు, దాసే గౌడ తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి ఉరుసు ఉత్సవాలు

కొత్తచెరువు : కొత్త చెరువులోనే హాజరత్ సయ్యద్ షా మస్తాన్వలి 121 మహోత్సవం ఈనెల 29వ తేదీ నుండి మార్చి రెండవ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ మేనేజర్ ఆతాపూర్ రహిమాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తోటి ఉపాధ్యాయుడికి చేయూత

ఓబుళదేవరచెరువు : మండలంలోని కమ్మవారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న నేలకోటప్ప తీవ్ర అనారోగ్యం బాధపడుతూ అనంతపురంలోని సవేరా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఇది తెలుసుకున్న మండలంలోని ఉపాధ్యాయులు రూ.1.12 లక్షలు, జిల్లాలోని 98 ఎంటిఎస్ ఉపాధ్యాయులు రూ. 63,500లు సేకరించి నేలకోటప్ప భార్యకు శుక్రవారం అందజేశారు. అదే విధంగా సవేరా హాస్పిటల్ లో నేల కోటప్పను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు సురేష్ బాబు, రమణ, ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, గౌస్ లాజం, ఎంటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

మడకశిర : వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయమే ధ్యేయంగా పనిచేద్దామని జనసేన పార్టీ మండల అధ్యక్షులు శివాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలో కదిరేపల్లి పంచాయతీలో యువకులు, విద్యావంతులతో సమావేశం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులుకళ్యాణ్ కదిరేపల్లి పంచాయతీకి చెందిన జనసైనికులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ముదిగుబ్బ : మండలం అడవి బ్రాహ్మణపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్యను మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పరిష్కరించారు. గ్రామంలో తాగునీటి చేతిపంపు మరమ్మతుకు గురైన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ దృష్టికి ఆయన అనుచరులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సొంత నిధులతో చేతిపంపు మరమ్మతులు చేయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రహ్మోత్సవాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

హిందూపురం : పట్టణంలో నిర్వహించనున్న శ్రీ పేట వెంకటరమణ స్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని వైసిపి నాయకులు వేణురెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు, అధికారులతో కలిసి వేణురెడ్డి పనులను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్, డైరెక్టర్ రామ్మూర్తి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాచపల్లి మహేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్ చంద్ర, నాయకులు నక్కలపల్లి శ్రీరామ్ రెడ్డిపాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

హిందూపురం : నియోజకవర్గంలో పలువురు బాధితులకు మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును ఎపి ఆగ్రోస్ చైర్మేన్ నవీన్ నిశ్చల్ తన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్షాద్, వైసిపి నాయకులు నరసింహ రెడ్డి, అజాం, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైసిపికి మద్దతుగా పాదయాత్ర

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్రంలో 5ఏళ్లపాటు పేదలకు సంక్షేమం అందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకుపోతున్న జగనన్న నాయకత్వంలోని వైసిపికి మద్దతుగా ఆ పార్టీ సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర చేపడుతున్నట్లు ఆపార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం పట్టణంలోని శివనగర్ బచ్చునాగం పల్లి శివాలయం వద్ద నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ధర్మవరం నుండి తాడిమర్రి మండలం చిల్లవారిపల్లె కాటెకోటేశ్వర క్షేత్రం వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉడుముల రామచంద్ర,కౌన్సిలర్ గజ్జల శివ. పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, ఆవుల పోతిరెడ్డి, చెన్నా ప్రసాద్, కాటా మారుతి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్ -2 పరీక్షలు

డిఆర్‌ఒ కొండయ్య

సమావేశంలో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా చేపట్టాలని డిఆర్ఒ కొండయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో గ్రూప్ 2 పరీక్షల విభాగం సెక్షన్ అధికారులు అశోక్, వెంకటరమణలతో కలిసి పరీక్ష నిర్వహణపై రూట్ ఆఫీసర్లు, వైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు జిల్లాలో 28 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. 8239 అభ్యర్థులు రాసే పరీక్షలకు 395 ఇన్విజెటర్లను నియమించామన్నారు. వీరితో పాటు 11 మంది రూట్ ఆఫీసర్లు, 28 మంది వైజన్ అధికారులు, 28 మంది చీఫ్ సూపరింటెట్లు నియమించినట్లు చెప్పారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డుతో ఉదయం 9:30 గంటలకు హాజరు కావాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు అదనంగా సమయం ఉంటుందన్నారు. అభ్యర్థులు 9014550879 లేదా 9948619163 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పరీక్షలకు సంబంధించిన అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామాంజనేయ రెడ్డి, డిఎల్‌డిఒ శివారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చోరీల జోరు.. పట్టించుకునే వారే లేరు ...

మడకశిర : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రోజురోజుకు చోరీల జోరు పెరుగుతోంది. రైతుల పొలాల్లో కేబుల్ వైర్ల చోరీ జరుగుతున్న పట్టించుకునే వారు లేకపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ కోతతో అల్లాడుతున్న రైతులకు తమ మోటార్లకు అమర్చుకున్న కేబుల్ వైరు చోరీకి గురి అవుతుండటంతో ఆందోళకు గురవుతున్నారు. రాత్రి సమయాలలో దొంగలు కేబుల్ వైర్లను తస్కరించి వెళ తున్నారని దీంతో వైరు అమర్చాలంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. మండల పరిధిలోని వైబిహళ్లి, పత్తికుంట, గొల్లపల్లి, భక్తరపల్లి, జిల్లెడగుంట తదితర గ్రామాలలో వారంలోనే దాదాపు 50 బోర్లకు పైగా ఉన్న కేబుల్ వైర్లను దొంగలు ఎత్తుకొని వెళ్లారని బాధిత రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీసు అధికారులు రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహించి కేబుల్ వైరు చోరీరాయుళ్ల ఆటకట్టించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

టీడీపీలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కదిరి టౌన్



పార్టీలోకి చేరిన వారితో 'కందికుంట'

కదిరి రూరల్ మండలం మోటుకుపల్లి కౌలేపల్లి గ్రామ వైసిపి వార్డు మెంబర్ తో పాటు సుమారు 30 కుటుంబాలు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ము పుచ్చుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో కందికుంట వారందరికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజల చెంతకు వైద్యం

నల్లచెరువు : జగనన్న సురక్ష పథకంతో ప్రజల చెంతకే వైద్యం అందుతోందని వైద్యులు అన్నారు. మండల పరిధిలోని పి కొత్తపల్లి సచివాలయం లో శుక్రవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులో స్పెషలిస్ట్ డాక్టర్లు లతా శ్రీ, అనస్తీసియా ఈఎన్‌టి డాక్టర్ అనురాధ, డాక్టర్ బాలాజీ నాయక్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ కల్పన, రామచంద్ర రెడ్డి, సిహెచ్ఒ సుధాకర్, ఎఎన్ఎం ఈశ్వరమ్మ తదితరులు ప్రజలకు వైద్యసేవలు అందించారు. ఈ హెల్త్ క్యాంప్ లో సుమారు 373 మందికి వైద్య చికిత్సలు చేశారు.

బత్తలపల్లి : రాష్ట్ర ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టినట్లు ఎంపిపి బగ్గిరి త్రివేణి అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పరాచెరువు గ్రామ సచివాలయం వద్ద సర్పంచు మొర్రెడ్డిగారి శారదమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని అన్నారు. అనంతరం వైద్యులు గంగిరెడ్డి, రామకష్ణ స్పెషలిస్టు డాక్టర్లు చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, గౌరమ్మ హెల్త్ అసిస్టెంట్ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : మండలంలోని పులిగుండ్లపల్లిలో శుక్రవారం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఒ సెల్వియా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ దక్షిణాది రాష్ట్రాల గౌరవాధ్యక్షులుగా వెంగమేష్ చౌదరి

ముదిగుబ్బ : నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ దక్షిణాది రాష్ట్రాల గౌరవ అధ్యక్షులుగా ముదిగుబ్బ మండల కేంద్రానికి చెందిన బాసినేని వెంగమేష్ చౌదరిని ఎంపిక చేశారు. ఈ మేరకు ఆ వివరాలను వెంగమేష్ చౌదరి శుక్రవారం స్థానిక పాత్రికేయులకు తెలిపారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ చైర్మన్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం నియామక ఉత్తర్వులు అందాయని చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తించి తనపై నమ్మకం ఉంచి నేషనల్ హ్యూమన్ రైట్స్ లో దక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాల గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

'పది' ఫలితాలే విద్యార్థుల భవిష్యత్తుకు గీటురాయి

ప్రజాశక్తి - రొద్దం

విద్యార్థులకు పదవ తరగతి వారి జీవితంలో పునాది వంటిది అని ప్రిన్సిపల్ నాగరత్నమ్మ అన్నారు. మండలంలోని కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో సరస్వతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగరత్నమ్మ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. ప్రతి విద్యార్థి సమయం వృధా చేయకుండా బాగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో దిష్టిబొమ్మల్లా టిడ్కో ఇళ్లు : టిడిపి

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్

రాష్ట్రవ్యాప్తంగా వేలాది టిట్కో గృహాలు దిష్టిబొమ్మల్లా నిలవడానికి వైసిపి ప్రభుత్వమే కారణమని టిడిపి నాయకులు విమర్శించారు. పట్టణ సమీపంలోని కర్నాటకనాగేపల్లి వద్ద టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిట్కో ఇళ్లను టిడిపి, తెలుగు యువత నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది పేదల కోసం టిట్కో ఇళ్లను నిర్మించడం జరిగిందన్నారు. 80 శాతం పూర్తి అయిన ఇళ్లకు మరో 20 శాతం నిధులతో పూర్తి చేయాల్సిన పనులను అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. టిడిపికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో జగన్ పట్టించుకోలేదన్నారు. ఫలితంగా పేదలకు అన్యాయం జరిగిందని టిట్కో గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, నాయకులు సుధాకర్, మాల మనోహర్, నాయకులు వైవి మురళి, బొల్లి సుధీర్, ముత్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను చూపుతున్న నాయకులు

టిడిపి అనుబంధ పట్టణ కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - మడకశిర

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ పట్టణ కమిటీని ఏర్పాటు చేశారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షులుగా సోము, ప్రధాన కార్యదర్శిగా చిన్నప్ప, తెలుగు యువత అధ్యక్షులుగా ఎస్‌ఆర్ తిమ్మరాజు, ప్రధాన కార్యదర్శిగా ఓం ప్రకాష్, టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడిగా ప్రణీత్, ప్రధాన కార్యదర్శిగా శేషాద్రి, టి ఎన్‌టియుసి అధ్యక్షుడిగా రఘు, ప్రధాన కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా సి రాజును ఎన్నుకున్నారు. అదే విధంగా ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కృష్ణా నాయక్, ప్రధాన కార్యదర్శిగా సేవ నాయక్, మహిళ అధ్యక్షురాలిగా అంజమ్మ, ప్రధాన కార్యదర్శిగా గౌరమ్మ, తెలుగు రైతు అధ్యక్షుడిగా హనుమంత రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈశ్వరప్ప, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఫయాజ్, ప్రధాన కార్యదర్శిగా రంజాన్‌బాషాను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కార్యదర్శి గుండుమల రాధాకృష్ణ, కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ భక్తర్ సాబ్, నాయి బ్రాహ్మణ సాధికారిక జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మీడియా కోఆర్డినేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తుకు 'బాబు' గ్యారెంటీ

చిన్నూరులో టిడిపి నేతల పర్యటన

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

యువత భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 9వ వార్డులోగల చిన్నూరులో పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన మినిమ్యానిపేస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీరేగోపాలక్రిష్ణ, నాయకులు భీమనేని ప్రసాదానాయుడు, శీలామూర్తి, రాళ్లపల్లి షరీప్, అంబటిసనత్ కుమార్, మారుతీస్వామి, మాధవరెడ్డి, కరెంటు ఆది, కేతినేని రాజ, నాగేంద్ర, వీర, వాసుదేవ, బాబాఫకృద్దీన్, తెలుగు మహిళలు భాను, వసంతలక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గొట్లూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్నిశుక్రవారం నిర్వహించారు. ప్రజల సమస్యలను ఫిర్యాదుల రూపంలో సైకిల్ గుర్తుతో ప్రత్యే కంగా ఏర్పాటుచేసిన చైతన్యరథంలోని బాక్సులోకి వేయించారు. తర్వాత మినీమేనిఫెస్టో కరపత్రాలు పంచుతూ పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు పోతుకుంట లక్ష్మన్న, గొట్లూరు శ్రీనివాసులు, రామాంజినేయులు, విజయ సారథి, సర్పంచి ముత్యాలపునాయుడు, మంచాల భాస్కర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధులు వాలంటీర్లు



పురస్కారాలు పొందిన వాలంటీర్లతో ఎమ్మెల్యే కేతిరెడ్డి

ప్రజాశకిత - ధర్మవరంటౌన్

సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలెంటీర్ వ్యవస్థ దేశానికి గర్వకారణమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన నియోజకవర్గంలోని వాలంటీర్లుకు రూ.2.35కోట్ల మొత్తాన్ని ప్రోత్సాహక నగదు రూపంలో అందజేశారు. అంతేకాకుండా అవార్డు, మెడల్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, బత్తలపల్లి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, తాడిమర్రి ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్రెడ్డి. మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, నోడల్ ఆఫీసర్ శివారెడ్డి. ఎంపీడీవోలతో పాటు వైస్ ఎంపీపీ పాటిల్ చెన్నకృష్ణారెడ్డి, వైసిపి పట్టణాధ్యక్షులుకోటిరెడ్డి బాలిరెడ్డి, సచివాలయాల కన్వీనర్లు మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్లు ఇందుకూరు నారాయణరెడ్డి, గుమ్మళ్లకుంట జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటున్నారని, అవినీతికి తావులేకుండా పథకాలను అర్హులకు అందిస్తున్నారని బత్తలపల్లి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు వాలంటీర్లను సన్మానించారు.

నల్లచెరువు : గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లు తమ కుటుంబసభ్యులని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మక్బూల్ అన్నారు. మండలకేంద్రంలోని గీతామందిరంలోశుక్రవారం ఏర్పాటుచేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేవలం గౌరవ వేతనం తీసుకుని ప్రభుత్వ పథకాలను పేదలకు అందించే వాలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి హిందూపురం పార్లమెంట్ ఇన్‌ఛాఇర్జ బోయ శాంతమ్మ, రాష్ట్ర సిఇసి సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి.అనిత విశ్వనాథ్ రెడ్డి, పాల ఏకరిసంఘం డైరెక్టర్ దశరథ రామయ్య నాయుడు, మండల కన్వీనర్ హైదర్‌వలి, పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

లేపాక్షి : మండలం పరిధిలో గోంగిటిపల్లి గ్రామ సమీపంలో లేపాక్షి నుండి వస్తున్న వాటర్ ట్యాంకర్ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహదారుడు కొర్లకుంటకు చెందిన నాగరాజు రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ముదిగుబ్బ : మండలంలోని చెంచుగారి పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త ఈశ్వర్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ టిడిపి కార్యకర్త ఈశ్వర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంటో టిడిపి మండల నాయకులు ప్రభాకర్ నాయుడు, తుమ్మల మనోహర్, తదితరులు పాల్గొన్నారు

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని దిగువ చెర్లోపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు గోగుల కిష్టప్ప కుమారుడు ఉపేంద్ర గురువారం తిరుపతిలో ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా కార్యదర్శి సోమకోటి ఆదినారాయణ మృతుని కుటుంబసభ్యులను శుక్రవారం పరామర్శించాడు. మృతుడి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. తక్షణ సాయంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోగుల కిష్టప్ప, బీసీ నాయకులు చెన్నప్ప, సంతోష్, అంజి నాయుడు, పీట్ల రమణ, వెంకట్రాముడు, కరుణాకర్, హరి తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

హిందూపురం : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హిందూపురం సెబ్ స్టేషన్ పరిధిలోనికోడికొండ, తూమకుంట చెక్ పోస్టులలో అప్రమత్తంగా ఉండి మద్యం అక్రమ రవాణను అరికట్టాలని రాష్ట్ర సెబ్ డిప్యూటి కమిషనర్ నాగముద్దయ్య సెబ్ సిఐలకు ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సెబ్ డిప్యూటి కమిషనర్ నాగముద్దయ్య చెక్ పోస్టులను పరిశీలించి హిందూపురం సెబ్ స్టేషన్ లో సిఐలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సెబ్ సిఐ రాజ శేఖర్ గౌడ్, కొడికొండ చెక్‌పోస్టు సిఐ శ్రీరాములు, తూమకుంట ఎస్ఐ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అందుబాటులో ఉంటాం...

హిందూపురం : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను ఆదరిస్తే అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వైసిపి నాయకులు వేణురెడ్డి అన్నారు. శుక్రవారం రూరల్ మండలం బీరేపల్లి పంచాయతీలో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రాము, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాచపల్లి మహేంద్ర నాథ్ రెడ్డి, నాయకులు నక్కలపల్లి శ్రీ రామ్ రెడ్డి, అప్పిరెడ్డి, రాజారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కోఆర్డినేటర్‌ను కలిసిన వడ్డెర సంఘం నాయకులు

కొత్తచెరువు : తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ టిడిపి నాయకుడు రవీంద్రనానిని వడ్డెరసంఘం నాయకులు శుక్రవారం కలిశారు. అనంతపురంలో శుక్రవారం ఉమ్మడి జిల్లాల వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లెల జయరాం ,జాతీయ వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు పల్లపు జై చంద్రమోహన్ తదితరులు రవీంద్రనానిని కలిసి పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే ఎన్నికల్లో బీసీలకు అవకాశం ఇస్తే పుట్టపర్తి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో పర్యటించి పార్టీ బలోపేతానికి పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

సూర్య ప్రభ, అశ్వ వాహనాలపై శ్రీలక్ష్మీ వెంకటేశ్వరుడు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు సప్త దశ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఐదవ రోజు అర్చకులు సుదర్శన ఆచార్యులు, అనిల్ కుమార్ ఆచార్యులు, వారి శిష్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఉత్సవ విగ్రహాలను సూర్యప్రభ వాహనం, రాత్రి అశ్వ వాహనంలో ఊరేగించారు. వాహన దాతలు జగ్గా చంద్రకళ,జగ్గా సాయిశివరాం, జగ్గా మౌనిక, మంచు కుండి మంజువాణి, గాదంశెట్టి ప్రకాష్ గుప్తాల పేరిట అర్చకులు ప్రత్యేక పూజలు చేశ్శారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కమిటీ సభ్యులు మెటికల కుల్లాయప్ప, దత్త శివ, బిల్లే నాగప్ప, సాగా సురేష్, శంకర సంజీవులు, రంగా శీనా, గుద్దిటి రామాంజనేయులు, బాల, నాగేంద్ర, స్వామివారి వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

26న టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశం

మడకశిర : ఈనెల 26న టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ నాయకులు తెలిపారు. పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో నిర్వహించే ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో రాబోవు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నాయకులు కార్యకర్తలతో చర్చించడం జరుగుతుందన్నారు.

25న క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు శంకుస్థాపన

హిందూపురం : పట్టణంలోని జిల్లా ప్రభుత్వ అసుపత్రిలోని మాత శిశు విభాగం అసుపత్రి పైన ఈ నెల 25న క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణపనులకు చేయనున్న శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు డిఎంహెచ్ఒ కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ తీపేంద్రనాయక్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వాస్పత్రిలోని ఎంసిహెచ్ భవనంపై నిర్మించనున్న క్రిటికల్ కేర్ బ్లాక్ స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆయుష్ మాన్ భారత్ మిషన్ లో భాగంగా హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రిలో రూ.23కోట్లతో 50 పడకల సామర్థ్యంతో క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ పనులను ఈ నెల 25న ఆదివారం మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్‌కోట్ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభిస్తారన్నారు. శంకుస్థాపన పనులపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్ తో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ రుక్మిణమ్మ, తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

పుట్టపర్తి క్రైమ్ : పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని సత్యసాయి భక్తుడు రవికుమార్ శుక్రవారం అందజేశారు. పట్టణంలోని ఆర్ వి జానకి రామయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖిద్మత్ ఏ ఖల్క్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు షామీర్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో 85 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రభావతి, పుట్ల వెంకటేష్, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

కదిరి టౌన్ : టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి యశోదదేవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కదిరి పట్టణంలోని 19 వ వార్డులో ఆమె పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ టిడిపిని ఆదరించాలని కోరారు. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాగప్ప, 19వ వార్డుఇన్చార్జ్ ఎస్‌బి. శీన, మాజీ కౌన్సిలర్ తజ్ముల్, తెలుగు యువత నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, కాటం మనోజ్, బుస్స్ ,ఆల్ఫా బషీర్, నటేష్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు మన్సూర్, జునేద్, పవన్, మహిళా నాయకురాలు కౌన్సిలర్ సావిత్రమ్మ పిట్ల రమణమ్మ, పర్వీన్ బాను, గంగరత్నమ్మ, ప్రమీలమ్మ, నసీమా భాను, ఫరీదా,అయేషా, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు